క్లుప్తంగా

సత్తా చాటిన రిషి స్కూల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న హైస్కూల్ యాజమాన్యం

వరంగల్ చౌరస్తా : వరంగల్ ఎల్లంబజార్‌కు చెందిని రిషి హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. డి.మహిత, శ్రీ చంద్రిక, హరిని, రిషికేష్, హర్ష చైతన్య, సాయిశ్రీ, అర్చన, రసజ్ఞ, నిఖిల్ పదికి పది మార్కులు సాధించారు. మంగళవారం పాఠశాల యాజమాన్యం మడిపెల్లి రాజు, ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీసరస్వతి స్కూల్ ప్రభంజనం



విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న యుగంధర్‌రావు, లావణ్య

వరంగల్: పది ఫలితాల్లో వరంగల్ గిర్మాజీపేటలోని శ్రీసరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారు. సిహెచ్.శ్రీతేజ, ఆర్.చరణ్, 10/10 జీపీఏ, 20 మంది 9.0 జీపీఏ సాధించినట్లు హెచ్ఎం మార్త యుగేందర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ లావణ్యలు తెలిపారు. 9.8 జీపీఏ సాధించిన ఎ.మనోజ్, ఎం.హరిస్మితలకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

శ్రీనివాస్ గురుకుల్ విద్యార్థుల విజయకేతనం



లాస్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న కరస్పాండెంట్ సోమరత్నం

హన్మకొండ అర్బన్ : బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తాచాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిదురాల సోమరత్నం తెలిపారు. అరిగెల లాస్య (9.8) జీపీఏ సాధించగా, 14 మంది విద్యార్థులు 9 అంతకంటే ఎక్కువ జీపీఏ సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన 'లిటిల్ సోల్జర్' విద్యార్థులు



విష్ణువర్ధన్



సునీల్‌కుమార్

హసన్‌పర్తి: పదో పరీక్షల ఫలితాల్లో మండల కేంద్రంలోని లిటిల్ సోల్జర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జి. విష్ణువర్ధన్ 10/10 జీపీఏ, సునీల్‌కుమార్ 9.7 జీపీఏ, సంజయ్‌పాల్ 9.3 జీపీఏ, సామ్‌సన్ 9.2 జీపీఏ, నందిని 9.0 జీపీఏ సాధించినట్లు పిన్సిపాల్ నందికొండ అమరేందర్‌రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

'ప్రోగ్రెస్' విద్యార్థుల ప్రతిభ



మహతి



నితిన్



రక్షిత



రాజమణి

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రెడ్డి కాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. 57 మంది పరీక్షలకు హాజరు కాగా 32 మంది విద్యార్థులు 9.0 జీపీఏ ఉత్తీర్ణత సాధించారని స్కూల్ కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పైల్ల మహతి 10/10 జీపీఏ సాధించగా, రాజమణి, రక్షిత, నితిన్‌లు 9.8 జీపీఏ సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.స్కూల్ డైరెక్టర్ మల్లాడి ఆశిష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ముదిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ



కాశిబుగ్గ : 10 జీపీఏ సాధించిన సురేందర్, అక్షిత్‌లను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కాశిబుగ్గ : పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయి. 18వ డివిజన్ లేబర్ కాలనీలోని క్రిస్టియన్‌కాలనీ పాఠశాల విద్యార్థులు 63 మందికి 58 మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం కృష్ణయ్య తెలిపారు. 9.3 జీపీఏ ఇద్దరు విద్యార్థులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారని తెలిపారు. గ్రెయిన్ మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 39కి 27 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం నరసింహరావు తెలిపారు. 8.3 జీపీఏ పాఠశాల టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. అలాగే 35వ డివిజన్ శివనగర్ పాఠశాలలో 56 రాయగా 38 మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం కొమ్మోజు శ్రీధర్ తెలిపారు. 9.5 జీపీఏ సంతోషిణి పాఠశాల టాపర్‌గా నిలిచిందని ఆయన తెలిపారు.

గుడిబడిలో విద్యార్థుల ప్రతిభ

కాశిబుగ్గ : పది ఫలితాల్లో కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి) విద్యార్థులు ప్రతిభకనబరిచారు. మొత్తం 177 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 153 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయులు సాదం వెంకటేశ్వరరావు తెలిపారు. ధర్మపురి సురేందర్, కందుకూరి అక్షిత్‌లు ఇద్దరు 10 జీపీఏ సాధించారన్నారు. అలాగే 9.8 జీపీఏ నలుగురు, 9.7 జీపీఏ ఇద్దరు, 9.5 జీపిఏ నలుగురు, 9 జీపిఏ 15 మంది సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని అయన తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

బాలికల గురుకుల పాఠశాలలో ఏడుగురికి 10/10 జీపీఏ

విద్యారణ్యపురి : హనుమకొండ జిల్లాలోని హసన్‌పర్తిలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో టెన్త్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 76 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 76 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏడుగురు 10/10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తెలిపారు. 10 జీపీఏ సాధించిన వారిలో మిర్యాల అంజలి, జాటోతు గీతా, దండు హర్షిత, బానోతు చాతుర్య, కాసూరి అక్షయ, కల్లెపు హిమశ్రీ, డి వర్ష ఉన్నారు. విద్యార్థినీలు 10 జీపీఏ సాధించటంలో ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని ఆయన ఉపాధ్యాయులను, విద్యార్థినులను అభినందించారు.

ఖిలావరంగల్ మండల పరిధిలో..

ఖిలా వరంగల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఖిలావరంగల్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఆరెల్లి బుచ్చయ్య పాఠశాలలో 53 మంది పరీక్ష రాయగా 45 మంది ఉత్తీర్ణత సాధించారు. శంభునిపేట పాఠశాలలో 31 మందికి 24 మంది ఉత్తీర్ణ సాధించారు. రైల్వేగేట్ పెరకవాడ పాఠశాలలో 23 మంది విద్యార్థులు 16 ఉత్తీర్ణత సాధించారు. గాడిపెల్లిలో 8 మందికి ఆరుగురు ఉత్తీర్ణత సాధించారు. బొల్లికుంట పాఠశాలలో 23 మందికి 21 ఉత్తీర్ణత సాధించారు. రంగశాయిపేట పాఠశాలలో 78 మందికి 68 మంది ఉత్తీర్ణత సాధించారు. కరీమాబాద్ పాఠశాలలో104 మందికి 100 మంది ఉత్తీర్ణత సాధించారు. రైల్వేగేట్ పెరకవాడలో 10/10 గ్రేడ్‌తో ముగ్గురు ఉత్తీర్ణత సాధించగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఆరెల్లి బుచ్చయ్య పాఠశాలలో 9.5 ఒక్కరు, 9.0 ఇద్దరు జీపీఏ గ్రేడ్‌తో ఉత్తీర్ణత సాధించారు. వారిని హెచ్ఎం బత్తుల ప్రసాద్ అభినందించారు.

మెరిసిన 'టెమ్రిస్' విద్యార్థులు



ఎస్‌కే.జీనత్



జాటోత్ జెస్సీనీ

న్యూశాయంపేట : పది ఫలితాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మైనారిటీ గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 16 గురుకులాల్లో ఆరు బాలికల గురుకులాలు (వరంగల్(జీ1), వరంగల్(జీ2), హనమకొండ(జీ1), డోర్నకల్(జీ1), స్టేషన్‌ఘన్‌పూర్(జీ1) తొర్రూర్ (జీ1) వందశాతం ఉత్తీర్ణత సాధించి బాలికలు పైచేయి సాధించారు. మిగతా పది గురుకులాల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించి అత్యున్నత ప్రతిభ కనబరిచారు. వరంగల్ జిల్లా వరంగల్(జీ1)గురుకులానికి చెందిన చెందిన జాటోతు జెస్సీనీ(10 జీపీఏ), నర్సంపేట(జీ1) గురుకులానికి చెందిన ఎస్‌కే. జీనత్ (9.7 జీపీఏ) సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు శ్రీపాల, క్రిష్ణవేణిలు అభినందించారు.

మండలంలో 95 శాతం ఫలితాలు

హసన్‌పర్తి: మండల పరిధిలోని ప్రభుత్వ, సాంఘీక సంక్షేమ, తెలంగాణ రాష్ట్ర గురుకులం మొత్తం 95 శాతం ఫలితాలు వచ్చాయని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణరాజు తెలిపారు. గురుకుల పాఠశాలలో మొత్తం 75 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన గీత, డి. వైష్ణవి, డి. హర్షిత, ఎం అంజలి, బి. చాతుర్య, కె. అక్షిత, కె. హిమశ్రీలు 10/10 జీపీఏ సాధించారు. టీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ పాఠశాలలో మొత్తం 80మంది పరీక్షలకు హాజరు కాగా, వందశాతం ఫలితాలు సాధించారు.బి. వైష్ణవి 10/10జీపీఏ, సాంఘిక సంక్షేమ పాఠశాలలో 79మంది పరీక్షలు రాయగా, వందశాతం ఫలితాలు వచ్చాయి. పాఠశాలకు చెందిన టి.అశ్విత, వి. సాత్విక, బి. సాహితిలు 10/10 జీపీఏ సాధించారు. మహాత్మజ్యోతిరావు పూలే పాఠశాలలో 80 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 98 శాతం ఫలితాలు వచ్చాయి. కస్తూర్బాలో 96 శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. మల్లారెడ్డిపల్లి, ముచ్చర్ల, మడిపల్లి ,నాగారం, సిద్ధాపురం, వంగపహాడ్, ఎల్లాపురం, సీతంపేట వందశాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.

సత్తా చాటిన సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు

మడికొండ : పది ఫలితాల్లో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ కుర్షీద్ తెలిపారు. ఈ సంవత్సరం మొత్తం 78 మంది పరీక్ష రాయగా 34 మంది 9 జీపీఏ పైగా సాధించారన్నారు. 30 మంది 8జీపీఏ పైగా సాధించి వారి ప్రతిభను కనబరిచారన్నారు. శ్రీవస్, యశ్వంత్‌లు 9.8 జీపీఏ సాధించారని, మనస్విత్, వరుణ్, సంతోష్‌లు 9.7 జీపీఏ సాదించి మొదటి, రెండో స్థానంలో నిలిచారన్నారు. ప్రతిభ కనబర్చిన విదార్థులను ఆర్‌సీఓ విద్యారాణి, ప్రిన్సిపాల్ కుర్షీద్, వైస్ ప్రిన్సిపాల్ వీరా చారీలు అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.

ప్రతిభ చాటిన న్యూకౌటిల్యాస్ ఎస్‌ఏ స్కూల్



విద్యార్థినులను అభినందిస్తున్న కోడం శ్రీధర్, సబిత

ఖిలా వరంగల్: పదో తరగతి ఫలితాల్లో వరంగల్ కరీమాబాద్ రోడ్డులోని న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 9.8 (జీపీఏ) సాధించి కరీమాబాద్‌లో ప్రథమంగా నిలిచారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్, ప్రధానోపాధ్యాయురాలు సబిత పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీజ 9.8, డి.నాగచరిత 9.7, ఏ. శ్రీక్షిత, కె.సరిచందన, ఏ.విద్యానంద్‌లు సాధించగా 20 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఏకశిల'కు అత్యుత్తమ ఫలితాలు



విజయకేతనం చూపుతున్న పాఠశాల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి, డైరెక్టర్, విద్యార్థులు

హసన్‌పర్తి: పది ఫలితాల్లో ఏకశిల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 11 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవితకై ఏకశిల విద్యాసంస్థలు అహర్నిశలు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణరాజ్, అకాడమి ఇన్‌చార్జ్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు కీర్తన, రవి, అరవింద్, రాజేందర్ పాల్గొన్నారు.

ఫలితాల్లో భవిష్య స్కూల్ విజయదుందుభి



మెరిట్ సాధించిన విద్యార్థులతో స్కూల్ చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ జ్యోత్స్న

హన్మకొండ: హనుమకొండ విజయపాల్ కాలనీ (కనుకదుర్గ కాలనీ)లోని భవిష్య హైస్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. తమ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ చైర్మన్ తీగల శ్రీధర్, డైరెక్టర్ జ్యోత్స్న తెలిపారు. ఎన్.హర్షల్, పి.శ్రీజన్, జి.బ్రీనా 10 జీపీఏ సాధించారని తెలిపారు. పి.నవదీప్, బి.శ్రీనిజ 9.7, జి.రోహన్ 9.5, పి.శ్రీగోకుల్ 9.3, పి.హర్షవర్ధన్ 9.2, ఎ.సహస్రలక్ష్మి 9 జీపీఏ సాధించారని వివరించారు. మంగళవారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

రామన్ హైస్కూల్ విజయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న హైస్కూల్ కరస్పాండెంట్ రాజేష్‌కుమార్, డైరెక్టర్

హన్మకొండ: హనుమకొండ సుబేదారి, మడికొండలోని రామన్ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. కె.శాన్వికారెడ్డి, టి.సునయన సూరి 10 జీపీఏ సాధించారని తెలిపారు. 8 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, నలుగురు 9.7 జీపీఏ, 72 శాతం మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏతో ఉత్తీర్ణులయ్యారని వివరించారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం, ప్రిన్సిపాల్‌లు స్రవంతి, రజిత, వైస్ ప్రిన్సిపాల్ అనుపమ, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన లర్నర్స్‌ల్యాండ్



హేమంత్‌కుమార్

వరంగల్: వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని లర్నర్స్ ల్యాండ్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. 41 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా హేమంత్‌కుమార్ 10/10, మహ్మద్ హుస్సేన్ 9.8 జీపీఏ సాధించగా మరో నలుగురు 9.7, 9.5 జీపీఏలు సాధించినట్లు చైర్మన్ తాళ్ల మల్లేషం తెలిపారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఎస్ఎంఆర్ స్కూల్ విద్యార్థుల విజయభేరి



ప్రతిభ చూపిన విద్యార్థులతో స్కూల్ కరస్పాండెంట్ మీనా ముక్తీశ్వర్, ప్రిన్సిపాల్ జయప్రద

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని ఎస్ఎంఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయభేరీ మోగించారు. తమ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ కరస్పాండెంట్ మీనా ముక్తీశ్వర్ తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీరాం జయప్రద, ఉపాధ్యాయులు అభినందించారు.

సాకేత స్కూల్ విద్యార్థుల హవా



వివేక్



ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో యాజమాన్యం, ఉపాధ్యాయులు

హసన్‌పర్తి: భీమారంలోని సాకేత పాఠశాల ప్రభంజనం సృష్టించింది. పాఠశాలకు చెందిన ఎస్.వివేక్ 10/10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. అలాగే పాఠశాలకు చెందిన దీక్షిత (9.8 జీపీఏ),ఎస్.అమృత వర్షిణి (9.7జీపీఏ), జి.జ్యోతి ప్రియా (9.7జీపీఏ), బి.ప్రవస్తి(9.5 జీపీఏ),సుశాంత్, సంజయ్(9.3జీపీఏ)లతోపాటు మరో 15 మంది విద్యార్థులు 8.3 జీపీఏ సాధించారని తెలిపారు. విద్యార్థులను అభినందించారు. పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు.

రూ.6.50 లక్షల పట్టివేత

వరంగల్ క్రైం: నగరంలోని సీఎస్ఆర్ గార్డెన్ వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఇందులో సతీష్‌రెడ్డి (కాంట్రాక్టర్) నుంచి సరైన ఆధారాలు లేని రూ.6.50 లక్షల నగదును స్వా ధీనం చేసుకున్నట్లు సుబేదారి సీఐ పి.సత్యనారాయణ రెడ్డి తెలిపారు. నగదును సీజ్ చేసి ఎన్నికలఅధికారికి అప్పగించినట్లు తెలిపారు.

స్పెక్ట్రా గ్లోబల్ విద్యార్థుల ప్రతిభ



విజయకేతనం చూపుతున్న ప్రిన్సిపాల్ ప్రశాంతిరెడ్డి, విద్యార్థినులు

హన్మకొండ: పదో తరగతి ఫలితాల్లో హనుమకొండలోని స్పెక్ట్రా గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తమ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఎల్. ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఎ.అఖిల 10 జీపీఏ, ఎం.రిషిక, బి.హాస్మిక, టి.శ్రీనిధి, జె.రేవంత్, ఎన్.జశ్వంత్ 9.8 జీపీఏ సాధించారన్నారు. మంగళవారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు. సంగెం మండలం సపావతు తండాకు చెందిన సపావతు పృధ్వీరాజ్ (27) పనిమీద బైక్‌పై వరంగల్‌కు వచ్చి తిరిగి ఇంటికి బయల్దేరాడు. ఈ నెల 24న రాత్రి వరంగల్ చింతల్ నుంచి స్తంభంపల్లికి వెళ్లే దారిలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన పృధ్వీరాజ్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మున్నీరుల్లా తెలిపారు.

సంక్షిప్త సమాచారం

రౌడీషీట్ నమోదు

రామన్నపేట : హత్యాయత్నం కేసులో నిందితుడైన రామన్నపేటకు చెందిన ఉప్పుల సాయి పై మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ తెలిపారు. సాయి గత ఏడాది ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడగా రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఆ తర్వాత బెయిల్‌పై బయటికి వచ్చిన నిందితుడు ఈనెల సదరు మహిళ భర్తతో కేసు వాపస్ తీసుకోమని గొడవపెట్టుకుని అతనిపై హత్యాయత్నం చేయగా వెంటనే సాయిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మంగళవారం సాయిపై పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు తెలిపారు.

ఇద్దరు వాహనాల దొంగల అరెస్టు

రామన్నపేట : మద్యపానం, జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో వాహనాల దొంగతనాలకు పాలపడుతున్న ఇద్దరు దొంగలను మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. వరంగల్‌లోని కొత్తవాడ తుమ్మలకుంటకు చెందిన మహ్మద్ సాధిక్, కొంక కిరణ్, రాకేష్ అలియాస్ గన్ను అనే ముగ్గురు మద్యపానం, జల్సాలకు అలవాటు పడి దానికి కావాల్సిన డబ్బుల కోసం వరంగల్ పరిసర ప్రాంతాల్లో బయట పార్కింగ్ చేసి ఉన్న ఆటోలు, బైక్‌లను టార్గెట్‌గా చేసుకొని వరుసగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. మంగళవారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న మట్టెవాడ పోలీసులకు అనుమానంగా కనిపించిన సాధిక్, కిరణ్‌లను అదుపులోకి తీసుకొని విచా రించగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో నిందితుడు రాకేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. మూడు ఆటోలు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కుడా మాజీ డైరెక్టర్‌పై కేసు

ఖిలా వరంగల్: ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఓ యువకుడి నుంచి లక్ష తీసుకుని మొహంచాటేసిన వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన కుడా మాజీ డైరెక్టర్‌పై మిల్స్‌కాలనీ పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మున్నీరుల్లా తెలిపారు. శివనగర్‌కు చెందిన జన్ను రాకేష్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన కుడా మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్‌కు పరిచయమయ్యాడు. ఉద్యోగం ఇప్పిస్తానంటూ రాకేష్ నుంచి ప్రవీణ్ రూ.1.50 లక్షల అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. రెండేళ్లు గడిచినా రాకేష్‌కు ఉద్యోగం ఇప్పించడం సాధ్యం కాలేదు. బాధితుడు రాకేష్ పలుమార్లు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని ప్రవీణ్‌ను నిలదీయగా ఏ డాది క్రితం రూ.50వేలు తిరిగి ఇచ్చేశాడు. మి గతా రూ.లక్ష ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నాడు. రాకేష్ ఫిర్యాదు మేరకు ప్రవీణ్‌పై కేసు నమోదు చేయగా వి చారించి స్టేషన్‌బెయిల్‌పై విడుదల చేసినట్లు తెలిసింది.

వరంగల్ మార్కెట్ ఇన్‌చార్జ్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా రెడ్డి

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి(ఎఫ్ఎసీ)గా గుగులోతు రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుత మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పనిచేస్తున్న కె.సంగయ్య మంగళవారంతో పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా జి.రెడ్డిని నియమిస్తూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏసీబీ కోర్టు సీఏఓగా జగన్నాథం

వరంగల్ లీగల్ : వరంగల్ ఏసీబీ ప్రత్యేక కోర్టు ముఖ్యపరిపాలన అధికారి (సీఏఓ)గా కె.జగన్నాథంను నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ మంగళవారం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వరంగల్ కోర్టులో పనిచేస్తున్న జగన్నాథంను బదిలీ పై మూడో అదనపు జిల్లా కోర్టు సీఏఓగా నియమించారు.